ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 37 | బుధవారం 5-02-2025 | ఎడిటర్ : వేములు అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## ఫిరాయింపుదారులకు షాక్

### సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు


హైదరాబాద్,ఫిబ్రవరి4:



పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్ తగిలింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తరువాత మరొక ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. అయితే వీటన్నింటినీ కలిపి ఒకేసారి విచారణ చేస్తామంటూ.. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10కి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కూడా కోరింది బీఆర్ఎస్. దీనిపై స్పందించిన స్పీకర్.. పార్టీ ఫిరాయించినఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. లిఖితపూ ర్వకంగా సమాధానాలు చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

# వర్గీకరణకు సై

- మాదిగలకు 9%.. మాల, ఉప కులాలకు 5%.. ఇతరులకు 1%క్రీమీలేయర్ సిఫారసును తిరస్కరించిన ప్రభుత్వం
- సుప్రీంకోర్టు తీర్పు తర్వాత వర్గీకరణను అమలు - చేసిన మొట్టమొదటి రాష్ట్రంగా నిలిచిన తెలంగాణ
- మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం.. సుదీర్ఘ చర్చ - వారం పది రోజుల్లో గెజిట్ నోటిఫికేషన్‌కు కసరత్తు
- సుప్రీం తీర్పిచ్చిన గంటన్నరలోనే సీఎం స్పందించారు: దామోదర



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్,**
రాష్ట్రంలోని ఎస్సీలను 3 గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్డు కులాల్లో సంఖ్యాపరంగా అధికంగా ఉన్న మాదిగ, ఉప కులాలకు 9% రిజర్వేషన్లు ఖరారు చేసింది. మాల, ఉప కులాలకు 5%బీ అత్యంత వెనకబడిన బుడ్గ జంగం తదితర కులాలకు ఒక శాతం రిజర్వేషన్‌ను కేటాయించింది. ఈ మేరకు ఎస్సీ వర్గీకరణపై నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నివేదికను తొలుత క్యాబినెట్‌లో, ఆ తర్వాత అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించింది. తద్వారా, సుప్రీం తీర్పు అనంతరం ఎస్సీలను వర్గీకరించి, రిజర్వేషన్లను ఖరారు చేయడంలో దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కమిషన్ సిఫారసు చేసినా.. వర్గీకరణలో క్రీమీలేయర్ విధానాన్ని అమలు చేయడం లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు గత ఏడాది ఆగస్టు ఒకటో తేదీన ఇచ్చిన తీర్పుపై స్పందించిన తెలంగాణ ప్రభుత్వం.. వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు అదే రోజు ప్రకటించిన విషయం తెలిసిందే. ఎస్సీ వర్గీకరణ అమలుకు తొలుత గత ఏడాది సెప్టెంబరు 12న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు దామోదర్ రాజ నరసింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ఎంపీ మల్లు రవి సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం అక్టోబరు 11న రిటైర్డ్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ జీవో నంబర్ 8ని విడుదల చేసింది. వర్గీకరణపై సమగ్రంగా అధ్యయనం చేసిన కమిషన్.. 2011 జనాభా లెక్కల ప్రకారమే వర్గీకరణ ప్రక్రియను నిర్వహించింది. ఫిబ్రవరి మూడో తేదీన మంత్రివర్గ ఉప సంఘానికి తన నివేదికను అందించింది.

**హైదరాబాద్, ఫిబ్రవరి 4:** రాష్ట్రంలోని ఎస్సీలను 3 గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్డు కులాల్లో సంఖ్యాపరంగా అధికంగా ఉన్న మాదిగ, ఉప కులాలకు 9% రిజర్వేషన్లు ఖరారు చేసింది. మాల, ఉప కులాలకు 5%బీ అత్యంత వెనకబడిన బుడ్గ జంగం తదితర కులాలకు ఒక శాతం రిజర్వేషన్‌ను కేటాయించింది.

### కులగణన సర్వేపై సభలో

## వాడీవేడి చర్చ

- బిసిలకు పథకాల్లో లబ్ది చేకూర్చాలన్నదే లక్ష్యం
- పార్టీ పరంగా స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం
- విపక్ష పార్టీలు ఇందుకు సిద్ధంగా ఉన్నాయా చెప్పాలి
- దేశంలోనే తొలిసారిగా కులగణన సర్వే చేపట్టాం
- నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి
- కులగణన సర్వేపై రాజకీయాలు చేయొద్దన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,ఫిబ్రవరి4:**
బిసి కులగణన సర్వేపై తెలంగాణ అసెంబ్లీలో వాడీ వేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. భారాస నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. ఇలా పాల్గొనని నేతలకు సభలో మాట్లాడే అర్హత లేదన్నారు. వారికి మైక్ ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు. 'కులగణన సర్వే 50 రోజులు జరిగితే .. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో భూమి వివరాలు చెప్పాలని ఫామ్‌లో ఒక కాలమ్ ఉంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరూ సమాచారం ఇవ్వలేదు. 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొంటే.. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ భూముల వివరాలు ఇచ్చారు. కానీ, భూముల వివరాలు అడగ్గానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు భయపడి సర్వేలో పాల్గొనలేదు' అని అన్నారు.

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆప్ పోరాటం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4:** బుధవారం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఢిల్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు రేపు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 10 తో ముగియనుంది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 58 జనరల్ సీట్లు కాగా.. మరో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు. మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లలో 83.49 లక్షల మంది పురుష ఓటర్లు కాగా.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారిలో 20 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 25.89 లక్షలుగా ఉంది. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల తొలిసారి ఓటేసే వారి సంఖ్య 2.08 లక్షలు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అవసరాలు ఉన్న వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ప్రకటించారు. పీడబ్ల్యూడీ వర్గం నుంచి 79,430 మంది ఓటర్లు ఉన్నారు. ఇక 100 సంవత్సరాలు దాటిన ఓటర్ల సంఖ్య 830 గా ఉంది. 85 ఏళ్ల వయస్సు దాటిన ఓటర్లు 1.09 లక్షల మంది ఉన్నారు. ఢిల్లీలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య 1,261 గా ఉంది.ఈ ఎన్నికల్లో మరోమారు అధికారం దక్కించుకుని హ్యాట్రిక్ కొట్టాలని ఆప్ భావిస్తోంది. బిజెపి దీటుగా ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్ కూడా ఒంటరి పోరాటం చేస్తోంది. తృణమూల్, సమాజ్‌వాది పార్టీలు ఆప్‌కు మద్దతుగా నిలిచాయి.

### వికసిత భారత్

# తమ ధృడసంకల్పం

- ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం
- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం
- తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు
- కొందరు సెల్ఫీలు దిగుతూ..అద్దాల మేడల్లో ఉంటారు
- ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4:** రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పద్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్య్రం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు.

## చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వంతో రిటైర్మెంట్ ఉద్యోగులకు ఇబ్బందులు

### కనీసం హాస్పిటల్‌కు వెళ్దామన్న డబ్బుల్లేని పరిస్థితి : హరీశ్‌రావు


**హైదరాబాద్,ఫిబ్రవరి4:**
చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, దీనిలో భాగంగానే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఈ పోలీస్ అధికారి ఆవేదన చూస్తే హృదయం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన ఠాగూర్ నారాయణ సింగ్ ఇలాంటి పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరమని హరీష్‌రావు వాపోయారు. ఒకవైపు ఆ అధికారి రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, మరోవైపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య భద్రత కార్డుతో చికిత్స చేయించుకుందామని ఆస్పత్రికి వెళ్తే ఆ కార్డు చెల్లదని పంపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ఈ విశ్రాంత పోలీసు ఉద్యోగికి శాపంగా మారిందని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఒక నారాయణ సింగ్ సమస్య కాదని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ అయిన 8000 మంది ప్రభుత్వ ఉద్యోగుల జీవన్మరణ సమస్య అని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉద్యోగుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వైద్యసేవలు పొందడంలో అంతరాయం కలగకుండా ఈహెచ్‌ఎస్, పోలీస్ ఆరోగ్య భద్రత కార్డులు ఆస్పత్రుల్లో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.



# కలకలం రేపిన వెంకటాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ఆత్మహత్యాయత్నం

**- వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స - రంగంలో దిగిన సంబంధిత అధికారులు**

**తొలి సమయం ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4:** ములుగు జిల్లా వెంకటాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని ధనలక్ష్మి తన నివాసగృహంలో, చేతిపై కత్తితో కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మంగళవారం ఉదయం కారు డ్రైవర్ ఆమె ఇంటికి వెళ్ళగా పరిస్థితిని గమనించి, వెంటనే హుటాహుటిన, వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే ఆమెకు చికిత్స చేసిన డ్యూటీ మెడికల్ ఆఫీసర్ ఎటువంటి ప్రాణాపాయం లేదని తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ ఐసిడిఎస్ ప్రాజెక్టులో సూపర్వైజర్ గా పని చేస్తున్న ధనలక్ష్మిని, 2024 నవంబర్ నెలలో వెంకటాపురం సిడిపిఓ గా బదిలీ చేశారు. ప్రాజెక్టు కార్యాలయంలో సూపర్వైజర్లకు ,సిడిపిఓకు మధ్య అంతర్గత కలహాలు ప్రారంభమయ్యాయి. దీంతో ఉన్నతాధికారులు కు తప్పుడు ఫిర్యాదులు చేసి సస్పెండ్ చేపిస్తామని ప్రచారంతో భయభ్రాంతులకు, గురై న ఆమె మనోవేదనకు గురై తాను ఆత్మహత్యాయత్నాన్ని పాల్పడినట్లు చికిత్స పొందుతున్న సిడిపిఓ ధనలక్ష్మి మీడియాకు తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తానని, ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు అందరితో కుటుంబంగా కలిసిమెలిసి పనిచేస్తానని, అయితే కొంతమంది కావాలని తప్పుడు ఫిర్యాదు చేస్తూ, తనను మానసిక వేదనకు గురి చేస్తున్నారని సిడిపిఓ ధనలక్ష్మి తెలిపారు. సిడిపిఓ ధనలక్ష్మి ఆత్మహత్యాయత్నం కలకలం రేపింది. వెంకటాపురం ప్రాజెక్టు పరిధిలో వాజేడు, వెంకటాపురం మండలాల్లో 168 అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయి. వెంకటాపురం మండలంలో 94, వాజేడు మండలంలో 74 కేంద్రాలు ఉన్నాయి. సిడిపిఓ ఆత్మహత్య సంఘటన మీడియా ద్వారా తెలుసుకున్న పలువురు అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు, ఆయాలు వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలి వచ్చి సిడిపిఓ ధనలక్ష్మి ని పరామర్శించారు. ఆమె ఆత్మహత్య సంఘటనకు సంబంధించిన పూర్తి


OFFICE OF THE CIVIL SURGEON ,RMO CHC- VENKATAPURAM
MULUGU DISTRICT

తేదీ:-04.02.2025.

PRESS NOTE

Medical Superintendent
CHC Venkatapuram

వెన్కటాపురం-వాజేడు CDPO శ్రీమతి G. ధనలక్ష్మి గారు తన నివాసంలో వామమణి మణికట్టు పై కత్తితో అనేక గాయాలు చేసుకొని ఆత్మహత్యా ప్రయత్నం చేసిన ఘటనలో, ఈ రోజు ఉదయం 6:30 గంటలకు CHC వెంకటాపురానికి తీసుకురాబడ్డారు.

ఈ కేసును విధి నిర్వహణలో ఉన్న వైద్యుడు డాక్టర్ సూర్య తేజ వెంటనే పరిశీలించారు. సాధారణ పరీక్షలో, రోగి ప్రాణ సూచికలు (విటల్స్) స్థిరంగా ఉండి, గాయం ప్రాంతంలో రక్తస్రావం ఉన్నట్లు గుర్తించారు. గాయాన్ని సమగ్రంగా పరిశీలించగా, అర్థరహితంగా ధమనులు, నరాలు లేదా కండరాలకు ఎటువంటి హాని కలగలేదని, గాయాలు కేవలం చర్మం మరియు ఉపచర్మ స్థాయికి పరిమితమని నిర్ధారించారు.

అవసరమైన చికిత్సలైన స్టిచింగ్, డ్రెస్సింగ్, మరియు ఇతర లక్షణానుగుణ చికిత్సలు అందించబడ్డాయి. ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా ఉండి, క్షేమంగా కోలుకుంటున్నారు.

ఆరోగ్య సంబంధిత మరిన్ని వివరాల కోసం CHC వెంకటాపురం అందుబాటులో ఉంటుంది.

Civil Surgeon & RMO
CHC - Venkatapuram
Mulugu District.







వివరాలు తెలియాల్సి ఉంది.రంగంలోకి దిగిన సంబంధిత అధికారులు..ఆమె ఆత్మహత్యపై ఐసిడిఎస్ ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించినట్లు సమాచారం.

# మా ఇంట్లో రేవంత్‌రెడ్డి ఫొటో లేదు

**ఇంకా కేసీఆర్ ఫొటోనే ఉంది**

**హైడ్రా తీరుపై మరోసారి మండిపడ్డ దానం నాగేందర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి4:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాపై పలు సందర్భాల్లో నోరువిప్పారు. హైడ్రా వల్ల పేదల జీవితాలు ఆగం అవుతున్నాయని, పిల్లల పుస్తకాలు, సామగ్రి బయటపడేయడంతో బాధకలుగుతుందని అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాజాగా మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను పోలీసులతో, హైడ్రా విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. మా ఏరియాకు వస్తే ఊరుకునేది లేదని రంగనాథ్‌కు చెప్పిన. పేదల ఇండ్లను కూలుస్తాం అంటే ఊరుకోను. అవసరమైతే జైలుకు పోతా కానీ కాంప్రమైజ్ కాను. నా ఇంట్లో వైఎస్, కేసీఆర్ ఫొటోలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ఫోటో ఇంకా రాలేదు" అంటూ దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సొంత పార్టీలో పెను సంచలనంగా మారాయి. అధికార పార్టీలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దానం వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ నేతలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చింతల్ బస్తీ కూల్చివేతలకు సంబంధించి దానం వ్యవహారతీరును పరిశీలిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ తెలిపారు. తాజాగా మరోసారి అధికారులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో పాటు రేవంత్ రెడ్డి ఫోటో విషయంలో ఆయన తీరుపై కాంగ్రెస్ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి. కాగా.. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఇటీవలకాలంలో చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే.. అధికారులపై విరుచుకుపడ్డారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచి ఇక్కడికి బతకడానికి వచ్చి.. ఇక్కడే ఉన్న మమ్మల్ని బతకనివ్వరా అంటూ ప్రశ్నించారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేయాలంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ హెచ్చరించడంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. కానీ దానం చేసిన మాస్ వార్నింగ్ సంచలనం రేపింది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బట్టు నాయక్

**తొలి సమయం దంతాలపల్లి మండలం ఫిబ్రవరి 4**
దంతాలపల్లి మండలం దాట్ల మరియు బీరిశెట్టి గూడెం గ్రామాలలో లబ్ధిదారులకు ప్రభుత్వ విఫ్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ గారి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఏఎంసి తోరూర్ వైస్ చైర్మన్ దంతాలపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ అందజేశారు. దాట్ల గ్రామంలో 1.మోటం రాజశేఖర్ తండ్రి, అబ్బసాయిలు =32500 2. సంపెట శ్రీను తండ్రి, మల్లయ్య =20500 3. తూము హరీష్ తండ్రి, సత్తయ్య =34000 4. కొమ్మినేని వెంకటేశ్వర్లు అంతయ్య = 42500 బీరి శెట్టి గూడెం గ్రామంలో 1 మిడతపల్లి ఉప్పలయ్య తండ్రి పాపయ్య 20000. 2 మారగాని అనురాధ భర్త రామన్న 24000 పెద్ద ముప్పారం గ్రామంలో ఇరుగు దిండ్ల మౌనిక భర్త ప్రవీణ్ 35000 లకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సంపేట రాము గౌడ్. జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మినేని సతీష్. కొమ్మినేని రవీందర్. మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్. మండల పార్టీ నాయకులు తండ రాములు, మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న గ్రామ పార్టీల అధ్యక్షులు గుండాల అయిలయ్య ఉపాధ్యక్షులు వీరన్న. వెంకటనారాయణ. మద్రు శ్రీను,



గణగాని రమేష్, రేసుమల్లయ్య, ఉప్పలయ్య గోపయ్య. యాకూబ్. యూత్ నాయకులు నవీన్. గణేష్. భాస్కర్. వంశీ.మహేష్. కోడి సూరి.సందీప్ మరియు లింగమూర్తి జెట్టి ఆజాద్ సురవేయిన వెంకన్న మిడతపల్లి సురేందర్ రామన్న మొగలగాని వెంకన్న వీరన్న గండి వీరన్న రూపురెడ్డి వెంకటరెడ్డి రవి నెలకుర్తి మల్లారెడ్డి సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వంతో రిటైర్మెంట్ ఉద్యోగులకు ఇబ్బందులు

**కనీసం హాస్పిటల్‌కు వెళ్దామన్న డబ్బుల్లేని పరిస్థితి : హరీశ్‌రావు**

**హైదరాబాద్,ఫిబ్రవరి4** చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, దీనిలో భాగంగానే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఈ పోలీస్ అధికారి ఆవేదన చూస్తే హృదయం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన ఠాగూర్ నారాయణ సింగ్ ఇలాంటి పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరమని హరీష్‌రావు వాపోయారు. ఒకవైపు ఆ అధికారి రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, మరోవైపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య భద్రత కార్డుతో చికిత్స చేయించుకుందామని ఆస్పత్రికి వెళ్తే ఆ కార్డు చెల్లదని పంపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ఈ విశ్రాంత పోలీసు ఉద్యోగికి శాపంగా మారిందని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.

# నబూతో నభవిష్యత్ అన్నట్లుగా "విజయవంతమైన ఆదివాసీ ఆత్మీయ సమ్మేళనం

**300 కుటుంబాలు, 1500 వందల మంది ఆ బాల గోపాలం, విభిన్న కాళారూపాల కళాకారులు**

**అంతరించి పోతున్న ఆదివాసీ సంస్కృతి ఆచారాల పరిరక్షణ, భవిష్యత్ తరాలకు అందజేయడమే ఆధార్ సొసైటీ ఆదివాసీ బుద్ధి జీవుల లక్ష్యంగా వ్యక్తం అయిన నిర్వాహకులు అభిప్రాయాలు**

**అలరించిన ఆదివాసీ కవి గాయిని మద్దెల సమ్మక్క, చిరుమళ్ళ సమ్మక్క తల్లి పాటలు**

**ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను మైమరిపించిన కొండ్రు సుధారాణి గారి బృందం, కోండ్రు పూజ కోరియోగ్రాఫి- చిన్నారుల రేలానృత్యం**



ఖమ్మం జిల్లా కేంద్రం వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో జరిగిన ఆదివాసీల సమ్మేళనం నబూతో నభవిష్యత్ అన్నట్లుగా కొనసాగింది. ఆదివాసీ విద్యా ఉద్యోగులు,మహిళా అధికారులు,విరామ అత్యున్నత స్థాయి ఉద్యోగులు, పోలీస్ అధికారులు రిటైర్డ్ జాయింట్,డిప్యూటీ కలెక్టర్ లు సుమారు 300మంది ఆదివాసీ కుటుంబాలు, 1500 మంది ఆబాలగోపాలం, విభిన్న ఆదివాసీ సంప్రదాయ కళా రూపాలే కాకుండా కూచిపూడి, భరత నాట్య కళల్లో మేము సహితం అంటూ..కళాకారిణీలు ఎవరికి వారే సాటిగా వేదికపై ప్రదర్శించారు. ఆదివాసి సంస్కృతి, మట్టి చెట్టు పుట్ట అడవి వాగులు వంకలు జీవన పరిమళాలు తనువు అణువున పులుమకొని ఆదివాసీ సమాజాన్ని ఆవిష్కరించారు. ఫిబ్రవరి 2 మాఘమాసం వసంత పంచమి రోజున వెదురు వణంలో కోయత్తూర్ ఆచారాల కనుగుణంగా సమ్మక్క తల్లి సారలమ్మ తల్లికి, బిల్వపత్రం చెట్టుకు పార్వతీ పరమేశ్వరులకు పసుపు కుంకుమమలతో ధూప దీప నైవేద్యాలతో పూజలు చేయడంతో మొదలైన ఈ సమ్మేళనం.. సభాస్థలి దగ్గర ఆదివాసి తెగల పోరాట వీరుల ఫోటోలకు రాజ్యాంగ నిర్మాత మరియు ఆదివాసి అస్తిత్వ పోరాట వీరులకు జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 4:**
ఫిబ్రవరి 2 ఆదివాసి బంధువుల ఆత్మీయ ఆలింగణాలతో ఆత్మీయ సమ్మేళణం ఆధ్యంతం ఆదివాసీ ఐక్యతే లక్ష్యంగా కొనసాగింది. జాతి ఆస్తిత్వం, సంస్కృతి పరిరక్షనే ధ్యేయంగా ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్లుగా స్పష్టతను వ్యక్తం చేసింది. సుమారు 100 ఆదివాసీ ఇంటిపేర్లు ఒక వేదికపై చదవడం పిల్లల్లో ఆసక్తిని కనపర్చింది. భవిష్యత్తులో ఇలాంటి సమ్మేళనాల ద్వారా కోయత్తూర్ తెగ గట్టు గోత్రాలు ఇంటి ఇలవేల్పుల సంస్కృతి అంతరించిపోకుండా భావితరాలకు అందించాలి అనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా అశ్వరావుపేట కోయ రంగాపురం నుండి వచ్చిన కొమ్ము నృత్యబృందం, ములకలపల్లి నుండి వచ్చిన రేలా నృత్యంతో పాటు, మద్దెల సమ్మక్క పాడిన సిరిమళ్ల సమ్మక్కతల్లి పాటలు, గొగ్గెల నీలిమ భరత నాట్యం, చిన్నారి సోడే నిత్యశ్రీ జానపద నృత్యం చిన్నారి ముక్తి భవిష్య కూచిపూడి నృత్యం, ఖమ్మం పట్టణ హాస్టల్ విద్యార్థినీల థింసా నృత్యం, చిన్నారులు సోడే నిత్యశ్రీ, ఇర్ప ఇషిత సహస్ర లక్ష్మి ల సమ్మక్క సారక్కల నృత్యం తో సభా ప్రాంగణం అంతా కరతాల ధ్వనులు అదివాసీల ఆనందాలు, నవ్వులతో సందడి చేసింది. రేలా నృత్యాలకు శిక్షణ ఇచ్చిన కొండ్రు సుధారాణికి వారి అమ్మాయి ,పెయింటింగ్ , డాన్స్ కళాకారిణి కొండ్రు పూజకి సభికులు అభినందనలు తెలిపారు. ఆధార్ సొసైటీ పెద్దలు కల్తీ వీరమల్లు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్, మెట్ల పాపయ్య రిటైర్డ్ సిఇ, వేప బాలయ్య రిటైర్డ్ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్, కుర్సం సీతారాములు %=వ్సూ్రా%, జేజే రాంబాబు రిటైర్డ్ డి జి ఎం %+ూ×ూ%, పోడియం బాలరాజు ఐటి ఆఫీసర్ లు ఆదివాసి అస్తిత్వం మనుగడ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణపై విలువైన సందేశాలు ఇచ్చారు. ఏ ఈ డబ్ల్యూ సి ఏ రాష్ట్ర అధ్యక్షులు తెల్లం వెంకటేశ్వర్లు, మహిళా శక్తి నాయకురాలు శ్రీమతి అరెం నరసమ్మ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఇంగ్లీష్, ప్రొఫెసర్ నాగూర్ లు ఆదివాసీల ఔచిత్యం, మూలాలను గుర్తుకు చేస్తూ.. ఆదివాసీ బిడ్డల్లో కేరీర్ డెవలప్ మెంట్ పై చెప్పిన మాటలు పిల్లల్లో పాజిటివ్ దృక్పదాన్ని పెంచాయి. నిద్ర ఆహారాలను లెక్క చేయకుండా నెల రోజుల పాటు శ్రమించిన ఆదివాసీ తెగల సమన్వయకర్త, కోయ పున్నెం ధర్మప్రచారక్ చుంచు రామకృష్ణ డి ఇ, సతీమణి పూసం నీరజ జె ఏల్, తల్లి ఆదిలక్ష్మి పిల్లలు భావన, లక్ష్మి అనన్య లకు ఆధార్ సొసైటీ పెద్దలు సన్మానం చేసారు.. ఈ కార్యక్రమం సక్సెస్ కావడానికి శ్రమించిన ఏ ఈ డబ్ల్యూ సి ఏ జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, ప్రధాన కార్యదర్శి పొడుగు సమ్మయ్య ఖజానాదార్ అరెమ్ చంద్రయ్య జెజ్జరి జానకిరామ్ ,బట్ట శ్రీకాంత్ వజ్జా రవితేజ ,మహిళా శక్తి సభ్యురాలు శ్రీమతి పడిగ హైమవతి, పొడుగు పార్వతి. కణితి భవాని, దొడ్డ అరుణ పూనేం విజయ ,పడిగ మమత, దొడ్డ భవాని మరియు ఇతర సభ్యులకు సన్మానం చేయడంతో పాటు. ఖమ్మం పట్టణ పెద్దలు మెట్ల పాపయ్య మూతి భాస్కరరావు, కుర్సం సీతారాములు, పెనుక స్వామి లాంటి పెద్దలందరికి సన్మానం చేసారు.



# సహస్ర ఫౌండేషన్ సేవలు సమాజానికి ఎంతో అవసరం

## ప్రిన్సిపాల్ కాక మాధవరావు



సహస్ర ఫౌండేషన్ ఫౌండర్ పాత్తేపు ప్రవీణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి 7000 వేల రూపాయలు విరాళం అందజేత
ప్రతి ఒక్కరు సహస్ర ఫౌండేషన్ ఆదర్శంగా తీసుకోవాలని అభినందనల వర్షం సహస్ర ఫౌండేషన్ సేవలు సమాజానికి ఎంతో అవసరం అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాక మాధవరావు అన్నారు.వరంగల్ జిల్లా సంగెం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సహస్ర ఫౌండేషన్ ఫౌండర్ పాత్తేపు ప్రవీణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి 7000 వేల రూపాయల విరాళం అందించి మధ్యాహ్న భోజనాన్ని సహస్ర ఫౌండేషన్ టీం తో స్వయంగా విద్యార్థులకు వడ్డించి కళాశాలలోని మధ్యాహ్న భోజన కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కాక మాధవరావు మాట్లాడుతూ...ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనానికి అయ్యే ఖర్చు విద్యార్థులు కోసం ప్రత్యేకంగా అందించడం చాలా గొప్ప విషయమని.దీని ద్వారా నిరుపేద విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ విరాళం విద్యార్థులకు పోషకాహారం అందించడానికి మరియు వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి సహాయపడు తాయని.అంతే కాకుండా,ఇది విద్యార్థులకు చదువుపై దృష్టి పెట్టడానికి మరియు మంచి ఫలితాలు సాధించడానికి తోడ్పడుతాయాని సహస్ర ఫౌండేషన్ చేసిన ఈ మంచి పనికి అభినందనలని ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి వారికి స్ఫూర్తి కలగాలని కోరుకుంటు వీరి సేవలు సమాజానికి ఎంతో అవసరం,ఆదర్శనీయమని అంటూ అనంతరం కళాశాల సీనియర్ అధ్యాపకురాలు బండి విజయనిర్మల సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు పాత్తేపు ప్రవీణ్,ఉపాధ్యక్షులు పొలాబోయిన భరత్,సాయి,మని, శివ,వినయ్ సభ్యులను ప్రత్యకంగా ప్రతి ఒక్కరు సహస్ర ఫౌండేషన్ ఆదర్శంగా తీసుకోవాలని అభినందనల వర్షం కుర్పించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కాక.మాధవరావు,అధ్యాపకురాలు బండి.విజయనిర్మల, మామిండ్ల బుచ్చిరెడ్డి,పవన్ కుమార్,రాజ్ కుమార్,సుధీర్ కుమార్,కుమారస్వామి, యాకసాయిలు,అనిల్ కుమార్,చిరంజీవి,మాధవి, అక్రమ్ అలీ,కుమారస్వామి, పద్మ, రమాదేవి,సదయ్య,లక్ష్మి,సంగీత విద్యార్తిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# మహాజాతరకు ముస్తాబవుతున్న సమ్మక్క తల్లి పుట్టు గద్దెలు

**ఐటిడిఎ పీవో చొరవతో యుద్ధప్రాతిపదికన భక్తులకు ఏర్పాటు షురూ**
**సమ్మక్క తల్లి పుట్టు గద్దెలు నెలవైన చిరుమళ్లలో కొనసాగుతున్న 21 రోజుల దీక్షలు**
**మరికొంత మంది బాలలు శనివారం 8వ తారీకు నుండి 9 రోజుల సమ్మక్క తల్లి దీక్షకు సమయాత్తం**



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 04 (తొలి సమయం ప్రత్యేక ప్రతినిధి)**
సమ్మక్క సారక్కల వారసత్వ మూలాల, చారిత్ర నేపథ్యం కలిగిన చిరుమళ్ళ సమ్మక్క జాతరకు ముస్తాబు అవుతోంది. అణువు ఆణువణువునా ధార్మికత నింపుకొని, ఆదివాసీ ఆస్తిత్వం, సంస్కృతి సంప్రదాయల పరిరక్షణే ద్యేయంగా ఆదివాసీ సాంస్కృతిక దీపాలను అన్ని తెగలలో వెలిగిస్తున్న కోయ పున్నెం ధర్మప్రచారక్, ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ఆదివాసీ కోయతుర్ ఆడబిడ్డ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశాలతో, భద్రాచలం ఐటీడిఎ పీవో యుద్ధ ప్రాతిపదికన తమ జాతరకు కావలసిన మౌలిక సదుపాయాలను సర్వం సిద్ధం చేస్తున్నారన్నారు. మధ్య భారతంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గడ్, ఒరిస్సా మహారాష్ట్రల నుంచి లక్షలాదిమంది ఆదివాసీలు వారి ఇంటి ఇలవేల్పులతో, సంప్రదాయ వాయిద్యాలతో ఈ జాతరకు తరలివస్తున్నారన్నారు. గతం కంటే ఈ సారి ఎక్కువ ఆదివాసి భక్తులు వస్తారనే అంచనాలు ఉన్నాయని ఈ సమ్మేళనం సమన్వయకర్త మరియు చిరుమల్ల చందా వంశస్థులు తెలియచేసారు. ఈ జాతర విజయవంతం చేయాలని రాజకీయ పార్టీలకు, కేంద్రం రాష్ట్ర ప్రజా ప్రతినిధులకు, మంత్రులకు జాతర కమిటీ ఆహ్వాన పత్రాలను స్వయంగా అందించింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణదేవ్ వర్మ ని కూడా కలిసి ప్రత్యేక ఆహ్వాన పత్రం, సమ్మక్క తల్లి కుంకుమ ఇచ్చారు . ఫిబ్రవరి 12,13,14 లో జరిగే ఈ సమ్మేళనం విజయవంతం కోసం, అన్ని రాష్ట్రాలలోని ఆదివాసీలకు జోడా కబురు అందించేలా చర్ల మండలం, దేవరపల్లి గ్రామంలో గత నెల 30,31 న జరిగిన తెల్లం పరివార్ 5రాష్ట్రాల ఆదివాసీ తెల్లం వంశీయుల సమ్మేళనం సుమారు రెండు వేల మందితో, భిన్న ఆదివాసి కళారూపాలను ఆవిష్కరణ చేస్తూ సమ్మేళణాన్ని విజయ వంతం చేశారు. అదేవిదంగా ఖమ్మం వెలుగు మట్ల ఫారెస్ట్ పార్క్ లో 300 కుటుంబాలు, 15 వందల మంది ఆదివాసీలతో ఆత్మీయ సమ్మేళణాన్ని ఆదివాసి సాంస్కృతిక కళలను కళాకారులతో ఐక్యం చేసారు. దీని వల్ల ఈ సారి జాతర గతంకంటే కన్నులపండుగలా అవుతుంది. ఆదివాసీ భక్త జనావళికి కించెత్తు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. కరెంట్, మంచి నీటి వసతి , తాత్కాలిక శిబిరాలు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. దీక్షా భూమి వద్ద ఎత్తు వంపులను చదును చేస్తున్నారు.గత 4 సంవత్సరాల నుండి సమ్మక్క గద్దెల వద్ద మహా జాతరకు ముందు 21రోజుల దీక్షకు పునాదులు పడ్డాయి. ఈ సంవత్సరానికి కాను మొదట విడతగా కోయ పుణ్యం ధర్మ ప్రచారక్ ఆదివాసి 9తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణతో పాటు 8మంది సమ్మక్క బాలలు ఉపవాస దీక్షకు పూనుకున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మరొక విడతగా 9మంది బాలలు శనివారం 8వ తారీకున దీక్షకు సమాయాత్తం అవుతున్నారు. అదే రోజున అనగా8వ తారీకు శనివారం మధ్యాహ్నం సమ్మక్క తల్లి ప్రత్యేక పూజలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. వచ్చే స్వాములు సమ్మక్క తల్లికి తమలపాకులు, వక్కలు పసుపు, కుంకుమ పూలు పండ్లు ,గాజులు ,రెండు జాకెట్ ఫీసులు తీసుకొనివచ్చి జాతరకు సమ్మక్క తల్లికి ఆహ్వానం పలుకుదామని కోయ పున్నెం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ దీక్షకు పూనుకోబోయే బాలలకు పిలుపునిచ్చారు.



# కీలక పత్రాలతో ఐటీ కార్యాలయానికి వెళ్లిన దిల్‌రాజ్

**హైదరాబాద్,ఫిబ్రవరి4:** టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు మంగళవారం ఉదయం ఐటీ కార్యాలయానికి వెళ్లారు. ఇటీవల దిల్ రాజు నివాసంలో ఐటీ తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే. దాదాపు నాలుగు రోజుల పాటు ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. విచారణకు రావాలని ఐటీ అధికారులు నోటీసులు ఇవ్వడంతో వ్యక్తిగత విచారణకు హాజరయ్యారు దిల్ రాజు. డాక్యుమెంట్స్, బ్యాంకు వివరాలతో ఐటీ కార్యాలయానికి నిర్మాత విచారణకు వచ్చారు. వారం క్రితం దిల్ రాజు ఇంటితో పాటు అతని కార్యాలయం, వారి కుటుంబసభ్యుల నివాసాల్లో ఏకకాలంలో ఐటీ శాఖ సోదాలు చేశారు. పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు వివరాలు, ఐదు సంవత్సరాల పాటు చెల్లించిన ఆదాయపు పన్ను వివరాలతో విచారణకు హాజరుకావాలంటూ ఆదేశాలు ఇచ్చింది ఐటీ. ఈ నేపథ్యంలో కొన్ని పత్రాలతో పాటు ఆదాయపు చెల్లింపులపై పూర్తి స్థాయి పత్రాలతో దిల్‌రాజు విచారణకు హాజరయ్యారు. 2023 నుంచి 2025 వరకు సినీ నిర్మాణానికి సంబంధించిన పెట్టుబడులు, వచ్చిన ఆదాయాలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకురావాలంటూ ఐటీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఐటీకార్యాలయానికి వచ్చిన దిల్‌రాజు విచారణను ఎదుర్కుంటున్నారు. మరో రెండు గంటల్లో విచారణ ముగియనుంది. ఐటీ విచారణ ముగిసిన తర్వాత దిల్ రాజు మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయనే ఆరోపణలు, అనుమానాలతో ఐటీ శాఖ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల పాటు సోదాలు జరిగాయి.

## వరంగల్ ఏనుమాముల మార్కెట్లో దారుణం

**ఓ ప్రముఖ వ్యాపారి హఠాత్తుగా మృతి...**
**అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం...**
**గేటు ముందర బైటాయించి ధర్నా చేస్తున్న కార్మికులు వ్యాపార సంఘాలు**




**తొలి సమయం వరంగల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04:**
ఆసియా ఖండంలో అతిపెద్ద మార్కెట్ ఏనుమాముల మార్కెట్ ఉత్తర తెలంగాణలోని ఈ మార్కెట్ కు అన్ని వివిధ రకాల పంటలు రైతులు పండించిన పంటను తీసుకొచ్చి క్రయవిక్రయాలు జరుగుతుంటాయి.. ఈ నేపథ్యంలో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో ఓ ప్రముఖ వ్యాపారి హఠాత్తుగా మృతి చెందిన ఘటనపై కార్మికులు వ్యాపారస్తులు ఆగ్రహం వ్యక్తం చేసి సంబంధిత అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహంతో వ్యవసాయ మార్కెట్ ఎదుట కార్మికులు వ్యాపార సంఘాలు ఆందోళనకు దిగాయి.. ఈ ఘటనపై వెంటనే స్పందించి మృతి చెందిన వ్యాపారికి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## అశ్వాపురం కేంద్రంగా సిండికేట్ మాఫియా

**మా బెల్ట్ షాపులు మా ఇష్టం అంటున్న అశ్వాపురం మద్యం సిండికేట్**
**జోరుగా మద్యం కల్తీ దందా**



**పినపాక నియోజకవర్గ ప్రతినిధి ఫ్రిబవరి 4 (తొలిసమయం ప్రతినిధి)**
అశ్వాపురం మండలంలో మద్యం సిండికేట్ నాది మద్యం సిండికేట్ ఆఫీసును బెల్ట్ షాపులను అంతా" భద్రం " గా చూసుకుంటా అంటు ఓ వ్యక్తి మండలంలో చేస్తున్న బెల్ట్ షాపుల ద్వారా చేస్తున్న మధ్యం దందాపై ఎక్సైజ్ అధికారులు ఎందుకు స్పందించడం లేదని పలు సంఘాల నాయకులు నిలదీస్తున్నారు. అశ్వాపురం మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కన ప్రభుత్వ ఆసుపత్రి ముందు దేవాలయం పక్కన ఒక ఇంటిని సిండికేట్ ఆఫీస్ గా చేసుకోని బల్క్ లో బెల్ట్ షాపులకు సమయం సందర్భం లేకుండా విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తున్నారు. మద్యం షాపు యజమానులు బెల్టు షాపుల నిర్వాహకులతో చేతులు కలిపి వారికి సహకరిస్తున్నారు. ఒక్కో సీసాపై అదనంగా 20 రూపాయల చొప్పున తీసుకుని కావాల్సినవన్నీ అందిస్తున్నారు. బెల్టు షాపులవారు వాటిని గ్రామాలకు తీసుకెళ్లి ఆ రేటుపై అదనంగా మరో 30 నుంచి 40 రూపాయలు వసూలు చేసి మందుబాబులకు అమ్ముతున్నారు. మద్యం దుకాణాల్లో 160 రూపాయలు ఉండే బీరు సీసా.. బెల్టు షాపుల్లో 250 రూపాయలకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌ను బట్టి ఈ రేటు ఇంకా పెరుగుతుంది. ఈ మద్యం దందాపై తక్షణమే ఎక్సైజ్ అధికారులు స్పందించి కట్టడి చేయాలని పలు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## రిజర్వేషన్ ప్రకటనపై హర్షం

**రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మోదుగ జోగారావు**
**కొత్తగూడెం ఫిబ్రవరి 04**
**(తొలిసమయం ప్రతినిధి)**



మాదిగలకు 9% రిజర్వేషన్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా మాదిగ జేఏసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో జరిగిన అనేక పోరాటల ఫలితంగా నేడు ముఖ్యమంత్రి మాదిగలకు 9% ప్రకటించారని జోగారావు సంతోషం వ్యక్తం చేశారు.

## ఉసిరి మొక్క నాటిన నెక్కొండ సిఐ శ్రీనివాస్

**తొలి సమయం నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 4:**




వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నూతనంగా విచ్చేసిన నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్ వారిచే గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉసిరి మొక్కను మంగళవారం నాటించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి పర్యావరణ పరిరక్షణకు కొరకు స్వయంకృషితో మొక్కలు నాటడం అలవాటు చేసుకొని ఇతను మొక్కలు నాటడమే కాకుండా ఇతరులతో మొక్కలను నాటించి సంరక్షణ చేసి భావితరాలకు ఉపయోగపడే చెట్లను పెంచడం వన ప్రేమికుడు సమ్మయ్య సేవలు దేశానికి ఆదర్శనీయమని సీఐ శ్రీనివాస్ సమ్మయ్య ను అభినందించి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ యం. మహేందర్ కానిస్టేబుల్స్ కే. నరేష్ బి. అనూష ఏ. సరిత పాల్గొన్నారు.

# మార్చి నాటికి జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి చేయాలి

• సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలన • ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను అందించాలి • జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 04**

ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులు మార్చికల్లా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జంక్షన్ సుందరీకరణ పనులను కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలను వేరే చోటకు త్వరగా మార్చాలని, మురుగునీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సుందరీకరణ పనుల్లో భాగంగా చేపడుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ త్వరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వెంకటరమణ, ఆర్డీవో రాథోడ్ రమేష్ , ఆర్టీసీ అధికారులు, కూడా అధికారులు పాల్గొన్నారు.

**సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్**

అనంతరం సూరారం గ్రామంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి భాగ్యలక్ష్మి, సరస్వతి మహిళా స్వయం సహాయక సంఘాలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. కలెక్టర్ ఈ స్థలం యొక్క స్వభావాన్ని, గ్రూపుల ఆర్థిక పరిస్థితిని గ్రూప్ లీడర్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీను, రెడ్ కో డీఎం మహేశ్వర్ రెడ్డి ,ఆర్డీవో రాథోడ్ రమేష్ , సెర్ప్ డిపిఎం ప్రకాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను అందించాలి**

వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సహాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం రోజు ఎంతమంది వస్తుంటారనే వివరాలను సంబంధిత ఆరోగ్య కేంద్రం వైద్యులను, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీలో మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రతి నెల దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించి నిర్ధరణ పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షల ద్వారా గుర్తించిన బిపి, షుగర్ పేషెంట్లకు ఉచితంగా మందులను ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తల ద్వారా అందే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల గ్రామాలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. క్యాన్సర్ లక్షణాలను ముందస్తుగా గుర్తించి టెస్టులు చేయించుకున్నట్లయితే సమస్యను పరిష్కరించుకునే అవకాశం లభిస్తుందన్నారు. చాలా కేసులలో క్యాన్సర్ అనేది ఆఖరు దశలోనే తెలుస్తుందని, అప్పుడు ఎవరు ఏమి చేయలేని పరిస్థితి నెలకొని ఉంటుందన్నారు. కాబట్టి క్యాన్సర్ గురించి ప్రజలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సరైన సమయంలో క్యాన్సర్ సంబంధిత వైద్య సేవలు గురించి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించినట్లయితే మంచి ట్రీట్మెంట్ తీసుకొని రికవరీ అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు. ధూమపానం, మద్యపానం వలన తలెత్తే ఆరోగ్య సమస్యల పైన ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అసంక్రమిత వ్యాధులకు సంబంధించి బీపీ, షుగర్ స్క్రీనింగ్ ప్రక్రియ అనేది చాలా తక్కువ శాతం కనిపిస్తుందని, నిర్దేశిత లక్ష్యం మార్చి 30 నాటికి 100% స్క్రీనింగ్ పూర్తి కావాలన్నారు. 30 ఏళ్ల వయసు పైబడిన వారికి బీపీ షుగర్ నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఇప్పటివరకు ఎంతమందికి బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించారని, మిగతా వారికి కూడా పరీక్షలను పూర్తి చేయాలన్నారు. బిపి, షుగర్ భారీన పడిన వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. బీపీ, షుగర్ లకు దీర్ఘకాలంగా మందులు వాడాల్సి వస్తుంటుంది కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న మందులను వారికి ఏఎన్ఎంలు, ఆశాలు అందించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ మండల పార్టీఅధ్యక్షులు సుకినే సంతాజి, గ్రామ శాఖఅధ్యక్షులు శీలం అనిల్ కుమార్,యూత్,మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి),సీనియర్ నాయకులు పాక రమేష్,బొల్లిపోగు డాక్టర్ రమేష్ బాబు, విశాల సహకార సంఘండైరెక్టర్ ముప్పు మహేందర్, ఎస్సీ సెల్ జిల్లాప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్, సంబంధిత అధికారులు, ఇతర అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

**- వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్ - మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు**

**వాషింగ్టన్,ఫిబ్రవరి4:** అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది.

దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల సందర్భంగా ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.

## హైదరాబాద్‌లో హాస్టల్ నిర్వాహకుడి అరాచకం

**యువతిని వీడియోలు చూపి బ్లాక్‌మెయిల్**

**అమరావతి,ఫిబ్రవరి4:** హైదరాబాద్‌లో హాస్టల్ నిర్వాహకుడి అరాచకం బయటపడింది. వీడియోలతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినికి బెదిరింపులకు పాల్పడిన సంఘటన వెలుగు చూసింది. యువతి న్యూడ్ వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడు. అంతే కాదు యువతిని బెదిరించి ఏకంగా రూ.2.53 కోట్ల వరకు వసూలు చేశాడు. దీంతో బాధితురాలు నిడదవోలు పోలీసులను ఆశ్రయించింది. నిందితుడు దేవనాయక్ అలియాస్ మధు సాయికుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన బాధిత యువతి హైదరాబాద్‌లోని విప్రో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నది. యువతి ఉంటున్న ఉమెన్స్ హాస్టల్‌లో అనూష దేవి అనే చిన్ననాటి స్నేహితురాలితో పరిచయం ఏర్పడింది. దేవనాయక్ అలియాస్ మధు సాయికుమార్‌ను యువతికి తన భర్తగా పరిచయం చేసిది అనూష దేవి. దేవ నాయక్ వేరే ఫోన్ నెంబర్ తో న్యూడ్ వీడియోస్ నెట్లో పెడతానంటూ యువతిని బెదిరింపులకు గురి చేశాడు. న్యూడ్ వీడియోలు నెట్లో పెట్టకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేశాడు. వీడియో విషయంలో వేరే ఒకరితో గొడవ పడ్డానని యువతిని నమ్మించి కొంత నగదు కాజేశాడు. అలాగే యువతిని కెనడా పంపిస్తానని మరికొంత డబ్బులు కాజేశాడు దేవ నాయక్. యువతి తల్లిదండ్రులను కూడా డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేశాడు. పలు దఫాలుగా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా రూ. 2.53 కోట్లు కాజేశాడు.

## తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ఆర్సీ మునికృష్ణ

**టీడీపీకి 26, వైసీపీకీ 21 ఓట్లు**

**అమరావతి,ఫిబ్రవరి4:** తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ఆర్సీ మునికృష్ణ ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా 26.. వైఎస్సార్‌సీపీకి 21 ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ ఎన్నికలో కూటమి విజయం సాధిస్తుందని నిన్ననే చెప్పామని అనుకున్నది సాధించామని అన్నారు. నిన్న తమ కార్పొరేటర్లు నలుగురిని వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డుకుని, కిడ్నాప్ చేశారని.. కిడ్నాప్ అయిన వారందరూ తిరిగి వచ్చేశారని తెలిపారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 26 ఓట్లతో విజయం సాధించిందన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డదారిన గెలవాలని చూశారని.. దానిని తిప్పి కొట్టామని ఆరణి శ్రీనివాస్ చెప్పారు. శ్రీవారి ఆశీస్సులతో ఎన్డీయే కూటమి అభ్యర్థి మునికృష్ణ ఎన్నిక లాంఛనంగా గెలుపొందారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మునికృష్ణ మాట్లాడుతూ.. 26 మంది సభ్యులు తనకు ఓట్లు వేసి డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన కార్పొరేటర్లకు, అండగా నిలిచిన ఎమ్మెల్యేకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే స్థానిక మంత్రి, తనకు మద్దతు తెలిపిన ఇతర నాయకులకు మనికృష్ణ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి అభివృద్ధికి కృషి చేస్తామని, కూటమి నేతలను కలుపుకుని తిరుపతిలో ఎక్కడా ఏ ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కాగా తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక ఎంతో ఉత్కంఠభరితంగా జరిగింది. సోమవారం జరగాల్సిన ఎన్నిక వాయిదా పడింది. అలాగే మంగళవారం కూడా ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది. ప్రశాంతంగానే ఓటింగ్ జరిగింది. చివరికి కూటమి అభ్యర్థి



గెలుపుతో కథ సుఖాంతమైంది. 47 మంది కార్పొరేటర్లు, ముగ్గురు ఎక్స్ ఆఫిషియో నెంబర్లు.. మొత్తం 50 మంది. అయితే ఓటింగ్‌లో 48 మంది పాల్గొన్నారు. ఇద్దరు అనారోగ్యంతో రాలేకపోయారు. దీంతో ఓటింగ్ నిర్వహించిన ఎన్నికల అధికారి ముందు వైఎస్సార్‌సీపీ వాళ్లు చేతులెత్తాలని కోరగా 21 మంది చేతులెత్తారు. తర్వాత కూటమి నేతలు 26 మంది చేతులెత్తారు. దీంతో కూటమి అభ్యర్థి మునికృష్ణ డిప్యూటీ మేయర్‌గా గెలుపొందినట్లు అధికారి ప్రకటించారు. కాగా డిప్యూటీ మేయర్ ఎన్నిక సోమవారం జరగాల్సి ఉంది. కోరం లేక ఎన్నికను అధికారులు వాయిదా వేశారు. ఆదివారం రాత్రి నుంచి తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికపై హై డ్రామా కొనసాగింది. ఆదివారం రాత్రి టీడీపీ శిబిరంపై వైఎస్సార్‌సీపీ నేతలు దౌర్జన్యానికి దిగారు.

**జిల్లా ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌కి**

## మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



**కరీంనగర్/సైదాపూర్/ ఫిబ్రవరి 04**

మంగళవారం మండలంలోని జడ్పీ హైస్కూల్ లో నిర్వహించిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కి సోమారం మోడల్ స్కూల్ పదవ తరగతి కి చెందిన ధరణి మండల స్థాయి మొదటి స్థానంలో, వరుణ్ తృతీయ స్థానం లో ప్రతిభ కనబరచి జిల్లా స్థాయి కి ఎంపికయ్యారు. కరీంనగర్ జిల్లా అన్ని మండలాల్లో నిర్వహించిన ఈ పరీక్షలో 30మార్కులకు గాను అత్యధికంగా పదవ తరగతి కి చెందిన ధరణి 28మార్కులు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ బండారి సంపత్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ కుమార్,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్,రజనీకాంత్, ఉపాధ్యాయులు అభినందించారు.

## బైరి గణేష్‌కు శుభాకాంక్షలు తెలిపినా గ్రామస్థులు

**ఎల్కతుర్తి /ఫిబ్రవరి 04**



ఎనజిక్ ఇండియా కేంగన్ వాటర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మెడికల్ గ్రేడ్ సర్టిఫికెట్ లలో ఆయనైజర్ మిషన్ అమ్మకాలలో గోపాలపూర్, ముల్కనూర్, 6ఎ సాధిచినందుకు బైరి గణేష్ తండ్రి సత్తయ్య కు శుభాకాంక్షలు తెలిపి శ్రీ మార్కండేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసిన గోపాలపూర్ గ్రామస్తులు. ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ భాస్కర్ రావు,ఉపసర్పంచ్ శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి రాజమౌళి కంపెనీ సహచరులు, స్నేహితులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధూమపానం, గుట్కాలతో క్యాన్సర్

**వాటికి దూరంగా ఉండడమే మేలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి4:** ఈ మధ్య క్యాన్సర్ మరణలు పెరిగాయి. . పొగాకు, గుట్కా వంటి అలవాట్లతో పాటు, ఆహార పదార్థాల వల్ల కూడా క్యాన్సర్ వ్యాపిస్తోంది. క్యాన్సర్ ఆస్పత్రులు జనరల్ ఆస్పత్రులకన్నా కిటకిటాడుతున్నాయి. ఇది సోకిన వారు బతికి బట్టికట్టిన దాఖలాలు ఉండడం లేదు. ఏ స్టేజీలో ఉన్న మరణం తప్పడం లేదు. మంగళవారం నాడు ప్రపంచ కాన్సర్ దినోత్సవం. ఈ సందర్భంగా ..స్మోకర్స్ కు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కలిగి ఉంటే మంచిది. ప్రధానంగా గుట్కా,ధూమపానం ప్రాణాలను హరించేస్తోంది. ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఆస్వాదించాలంటే పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలి. పొగ తాగడం వ్యసనంగా మారక ముందే ఫుల్ స్టాప్ పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. పొగాకు, ధూమపానం అలవాట్లను మాన్పించడంలో సమాజంలో ప్రత ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. పొగాకు ఉత్పత్తులను ముందుగా అమ్మకుండా నిషేధించాలి. వాటిని తయారు చేయకుండా ఆంక్షలు విధించాలి. యువత సైతంచెడు స్నేహం వల్లో, సాంగత్య ప్రభావం వల్లనో పొగాకు ను అలవాటు చేసుకుంటున్నారు. అందుకే కాలేజీల కు వెళ్లే విద్యార్థులపై తల్లి దండ్రులు ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరదా గా మొదలయ్యే అలవాటు వల్ల జీవితం అవాంఛనీయ ఘటనలకు దారి తీయటం వాంఛనీయం కాదు. యోగా చేయడం,ఏదైనా ఇతర పనుల పై దృష్టి పెట్టడం ద్వారా కూడా దమ్ము కొట్టాలి అన్న ఆలోచన ను క్రమ,క్రమంగా దూరం చేసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. .అధ్భుత ఫలితాన్ని సాధించవచ్చు అని చెప్పారు. పొగాకుతో క్యాన్సర్ ఎలా వస్తుంది అనే విషయం చెప్పటానికి,తెలుసుకోవటానికి వైద్యం చదవ వసరం లేదు. సిగరెట్, బీడీ తాగితే పొగాకు తో పెనవేసుకున్న రసాయనాలు శరీరం లోకి ప్రవేశించి కణాల డిఎన్ఏను నాశనం చేసే పనిలో పడతాయి. సిగరెట్ అలవాటు కు ముందు ,ఆ తర్వాత ఆరోగ్యం గురించి చెప్పొచ్చు. పొగతాగడం, గుట్కా తినం అంటే మృత్యువుకు 'దగ్గర' అయ్యే అవకాశాలే అధికంగా ఉన్నాయి. సిగరెట్ ,బీడీ కాల్చినపుడు వాటి నుంచే వెలువడే రసాయనాలు ఎంతటి ఉక్కు లాంటి కందరాల్ని ఐనా తుప్పు పట్టించే పనిలో ఉంటాయి. పటిష్ట మైన ఆరోగ్యం పునాదులను దారుణంగా దెబ్బ తీస్తాయి. కణాలుఅడ్డగోలుగా పెరిగేలా కారకం అవుతాయి తద్వారా కేన్సర్ కు దారి తీస్తాయి. ఆరోగ్యం గా ఉన్న కణాల డి ఎన్ ఏ ను దెబ్బ తీస్తాయి. అంటే శరీరం ఆకృతి ఇచ్చే కణాల పై ప్రభావం చూపుతాయి.

## అంతరిక్షంలోనే చిక్కుకున్న సునీతా విలియమ్స్

**భూమ్మీదకు తెచ్చే ప్రయత్నంలో మరింత ఆలస్యం**

**న్యూమార్క్,ఫిబ్రవరి4:** జీరో గ్రావిటీ వద్ద కొన్ని నెలలుగా తేలియాడుతుండటంతో నేలపై నడిచిన అనుభూతిని గుర్తు తెచ్చుకోలేకపోతున్నానని సునీతా విలియమ్స్ ఇటీవల చెప్పారు. ఆమె ఆరోగ్యం కూడా విషమించిందన్న వార్తలు వచ్చాయి. ఆమెను తిరిగి భూమి మీదకు రప్పించే ప్రయత్నాలపై అనుమానాలు వస్తున్నాయి. తమ మిషన్ ప్రకారం నెల రోజుల్లోపే అంతరిక్షం నుంచి తిరిగి రావాలి. కానీ, ఇంతకాలం ఇక్కడ ఉండటం కొంచెం షాకింగ్‌గా అనిపిస్తోందనీ అన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ గతేడాది జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి అదే నెల 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో ఇద్దరూ ఏడు నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లను సురక్షితంగా భూమ్మీదకు తీసుకురావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సాయం కోరినట్లు 'స్పేస్ ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ అన్నారు.

## చైనా సుంకాలపై దీటుగా స్పందించిన చైనా

**డబ్ల్యుటిఒ నిబంధనలు ఉల్లంఘించడమేనని వ్యాఖ్య**

**బీజింగ్,ఫిబ్రవరి4:** అమెరికా విధించిన టారిఫ్‌లపై చైనా ప్రభుత్వం ధీటుగా స్పందించింది. అమెరికా నుండి దిగుమతయ్యే బొగ్గు, ఎల్ఎన్‌జి ఉత్పత్తులపై 15శాతం, ముడి చమురు, ఇతర ఉత్పత్తులపై పది శాతం సుంకాలను విధిస్తున్నట్లు చైనా ప్రభుత్వం తెలిపింది. కెనడా, మెక్సికో, చైనా దేశాల వస్తువులపై దిగుమతి సుంకాలను విధిస్తూ వాణిజ్య యుద్ధానికి ట్రంప్ తెరలేపిన సంగతి తెలిసిందే.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101